భూపాలపల్లి రూరల్ : హోలీ వేడుకల్లో పాల్గొన్న భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

హోలీ వేడుకల్లో పాల్గొన్న భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు భవేశ్ మిశ్రా, త్రిపాఠి

ములుగు రూరల్ : హోలీ వేడుకల్లో ములుగు ఎస్పీ శబరిష్, పోలీస్ అధికారులు


ఏటూరునాగారం : హోలీ ఆడుతున్న ఏఎస్పీ గీతే మహేశ్ బాబా

గోవిందరావుపేట : హోలీ సంబురాల్లో పాల్గొన్న సీఐ, ఎస్సై, నాయకులు

వెంకటాపురం (నూగూరు) : హోలీ సంబురాల్లో సీఐ బండారుకుమార్

రంగ్ బర్సే..

- అంబరాన్నంటిన హోలీ వేడుకలు
- ములుగు, జయశంకర్ జిల్లాలో ఆనందంగా గడిపిన ప్రజలు
- పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సోమవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. హ్యాపీ హోలీ అంటూ యువత తెల్లవారుజాము నుంచే పండుగ సంబురాల్లో పాల్గొన్నారు. కలర్‌ఫుల్ పండుగ వేడుకల్లో ఇరు జిల్లాలు సరికొత్త అందాలతో కళకళలాడాయి. ముఖ్యంగా యువత ఉత్సాహం అంతాఇంతా కాదు. చిన్నా పెద్దా అందరూ కలిసి రంగులు చల్లుకుంటూ కలర్‌ఫుల్ పండుగను ఎంజాయ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన హోలీ వేడుకల్లో ఎస్పీ పీ శబరీష్ పాల్గొని పోలీస్ అధికారులకు రంగులు చల్లుతూ సంబురాలు చేసుకున్నారు. అలాగే పలువురు రాజకీయ పార్టీల నాయకులు సైతం హోలీ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఏటూరునాగారంలో జరిగిన వేడుకల్లో ఏఎస్పీ గీతే మహేశ్ బాబా, సీఐ రాజు, ఎస్సై కృష్ణ ప్రసాద్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలంలో పస్రా సీఐ శంకర్, ఎస్సై కమలాకర్‌కు పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డితో పాటు పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు హోలీ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో కలిసి భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు భవేశ్ మిశ్రా, ఇలా త్రిపాఠి దంపతులు పాల్గొన్నారు. పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలో అధికారులు, సిబ్బంది, పాత్రికేయులతో కలిసి ఎస్పీ కిరణ్ ఖరే నృత్యాలు చేసి హోలీ వేడుకలు జరుపుకున్నారు. డీఎస్పీలు సంపత్‌రావు, డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐలు నరేశ్‌కుమార్, నాగార్జునరావు, మల్లేశ్, రాజేశ్వర్‌రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి గడ్డిగానిపల్లి, సెగ్గంపల్లిలో మున్సిపల్ చైర్మన్ సెగ్గం వెంకటరాణీ సిద్దు, సత్తార్‌నగర్, జయశంకర్ కాలనీ, శుభాశ్‌కాలనీల్లో వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, జంగేడులో బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్, జాగృతి మాజీ జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి, ఆయా కాలనీల్లో కౌన్సిలర్లు పాల్గొన్నారు. చిట్యాల పోలీస్ కార్యాలయంలో సీఐ మల్లేశ్‌యాదవ్, ఎస్సై శ్రావణ్ కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి హోలీ ఆడారు. కాటారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి పోలీస్ అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఐలు నాగార్జునరావు, రాజేశ్వర్‌రావు, ఎస్సైలు అభినవ్, ప్రసాద్, నరేశ్, భవాని, హరిశేఖర్ పాల్గొన్నారు.

కాటారం : హోలీ వేడుకల్లో పాల్గొన్న డీఎస్పీ, సీఐలు, ఎస్సైలు

కృష్ణకాలనీ : హోలీ ఆడుతున్న భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ హరీశ్‌రెడ్డి

మంగపేట : కమలాపురంలో హోలీ ఆడుతున్న చిన్నారులు

వాజేడు : మొరుమురుకాలనీలో హోలీ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

వెంకటాపూర్ : హోలీ ఆడుతున్న మహిళలు

చిట్యాల : హోలీ ఆడుతున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

టేకుమట్ల : హోలీ వేడుకల్లో చిన్నారులు

మహదేవపూర్ : హోలీ ఆడుతున్న చిన్నారులు


కేటీకే 8 ఇంక్లైన్ కాలనీలో హోలీ ఆడుతున్న సింగరేణి యువ కార్మికులు

కృష్ణకాలనీ : హోలీ ఆడుతున్న భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ హరీశ్‌రెడ్డి

నేటి నుంచి శ్రీనాగులమ్మ సుంకు పండుగ ఉత్సవాలు

మండె మెలిగే తంతుతో ప్రారంభం కానున్న వేడుకలు

మంగపేట, మార్చి 25 : మండలంలోని వాగొడ్డుగూడెం పంచాయతీ పరిధి లక్ష్మీనర్సాపురం శివారులో వెలసిన శ్రీనాగులమ్మ గుడి వద్ద మంగళవారం నుంచి ఈ నెల 29 వరకు ఆదివాసీ సంప్రదాయాలతో సుంకు పండుగ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణస్వామి సోమవారం తెలిపారు. ఇక్కడ రెండేళ్లకోసారి ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి ఉన్న వారంలో మహా జాతర, యేటా సుంకు పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. మండె మెలిగే తంతుతో సుంకు పండుగ ఉత్సవాలు ప్రారంభమవుతాయని, 27న అభిషేకాలు, పూజలు, 28న గంగాస్నానం, అదేరోజు రాత్రి 11:45 గంటలకు వడ్డెలు, పూజారుల సమక్షంలో సుంకు పండుగ నిర్వహించనున్నట్లు ప్రధాన పూజారి తెలిపారు. 26న నాగులమ్మ భారీ ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. నాగులమ్మ జాతర కమిటీ ఆధ్వర్యంలో గుడి ఆవరణలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పూజారి వివరించారు. ఆయన వెంట బాడిశ నాగర మేశ్, నవీన్ తదితరులున్నారు.

గుడిలో కొలువైన నాగులమ్మ

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫర్నిచర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523.
NTW-321500

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

జీపీలుగా గుర్తించాలి

ఏటూరునాగారం, మార్చి 25 : రాష్ట్రంలోని దళిత వాడలను గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని ఏజెన్సీ దళిత సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిప్పనపల్లి సుదర్శన్ ఒక ప్రకటనలో కోరారు. దళిత వర్గానికి ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు ఇవ్వడం వల్ల వారి బతుకులు మారవని, గ్రామ పంచాయతీలు చేస్తే తప్ప అభివృద్ధి జరగదన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. ఏజెన్సీ, మైదాన ప్రాంత దళితుల కోసం ప్రజా సంఘాలు పనిచేయాలని పిలుపునిచ్చారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళిత వాడలను పంచాయతీలుగా గుర్తించేలా చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు

మహదేవపూర్, మార్చి 25 : విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై ప్రసాద్ కథనం ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన సుల్తాన్ రాజయ్య అనే వ్యక్తి శ్వాస సంబంధిత సమస్యతో ఆదివారం రాత్రి మండలకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు వచ్చాడు. విధుల్లో ఉన్న డాక్టర్ రాజ్‌కుమార్ రాజయ్యను పరీక్షించి, ఆక్సిజన్ పెట్టి వైద్యం అందించారు. కానీ, ఆరోగ్య పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించాలని కుటుంబ సభ్యులకు సూచించగా అదే రోజు రాత్రి సుమారు 12.30 గంటలకు అంబులెన్స్‌లో తీసుకెళ్లారు. 1:30 గంటలకు రాజయ్య చనిపోయాడంటూ సుల్తాన్ నవీన్, సుల్తాన్ సునీల్, సుల్తాన్ శామ్యూల్ మహదేవపూర్ దవాఖానకు మృతదేహాన్ని తీసుకొచ్చి విధుల్లో ఉన్న డాక్టర్ రాజ్‌కుమార్‌పై దుర్భాషలాడి ఆసుపత్రి అద్దాలను ధ్వంసం చేసి చంపుతామని బెదిరించారు. డాక్టర్ రాజ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ వెల్లడించారు.

జూన్‌లోగా పనులు పూర్తి చేయాలి

- సీఈ మోహన్ నాయక్

టేకుమట్ల, మార్చి 25 : మండల కేంద్రం-రాఘవారెడ్డిపేట గ్రామాల మధ్యలోని చలివాగు వంతెన పనులు ప్రారంభించి జూన్‌లోగా పూర్తిచేయాలని చీఫ్ ఇంజినీర్ మోహన్ నాయక్ అన్నారు. సోమవారం ఆయన ఎస్ఈ నాగేందర్‌రావు, ఈఈ వెంకటేశ్, కాంట్రాక్టర్స్‌తో కలిసి వంతెన తెగిన ప్రదేశాన్ని పరిశీలించారు. నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందనే విషయాలపై అధికారులు, కాంట్రాక్టర్స్ రవీందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డితో చర్చించారు. వంతెన వద్ద నీరు లోతుగా ఉండడంతో దానికి సంబంధించిన ప్రణాళికను రూపొందించి రేపే పనులు ప్రారంభించాలన్నారు. ప్రస్తుతం మూడు పిల్లర్లు, రెండు స్లాబ్ బెడ్లను తొలగించి కొత్తవి నిర్మించాలన్నారు. అలాగే ఇక్కడి వంతెన వెడల్పు తక్కువగా ఉండి, పైనుంచి వచ్చే వరద నీరు ఎక్కువగా ఉండడంతో వంతెన దెబ్బతింటుందని స్థానికులు తెలిపారు. ప్రసుతం ఈ పనులు అయిన తర్వాత వంతెనకు రెండు వైపులా పిల్లర్లు వేసి పొడిగించుకుందామన్నారు.

తెగిన వంతెన పరిస్థితిని పరిశీలిస్తున్న సీఈ మోహన్ నాయక్

రోడ్డు పక్కనే కాలిపోతున్న అడవి

అడవికి నిప్పు

ఏటూరునాగారం, మార్చి 25 : మండలంలోని చిన్నబోయినపల్లి-తాడ్వాయి మధ్య జాతీయ రహదారి పక్కనే అడవికి నిప్పంటుకుని దగ్ధమవుతున్నది. ఎండలు తీవ్రం కావడంతో ఎండిపోయిన ఆకులు, చెట్లకు నిప్పంటుకున్నట్లు తెలుస్తోంది. పాదాచారులు, వాహనదారులు పడేసిన నిప్పుతోనే అడవి అంటుకున్నట్లు సమాచారం. అడవిలో మంటలు వ్యాప్తి చెందుతుండడంతో వాహనదారులు భయపడుతున్నారు. సాయంత్రం వేళ వీచే గాలికి మరింత అడవి దహనం అయ్యే అవకాశాలు ఉన్నాయి. సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు మంటలు ఆర్పివేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తున్నది.

కోటగుళ్లలో పూజలు చేస్తున్న వైద్యుల బృందం

కోటగుళ్ల శిల్ప సంపద అద్భుతం

గణపురం, మార్చి 25 : కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల శిల్ప సంపద ఎంతో అద్భుతంగా ఉందని భూపాలపల్లి జిల్లా ప్రధాన దవాఖాన వైద్యులు అన్నారు. సోమవారం కోటగుళ్లలో వైద్యుల బృందం ప్రత్యేక పూజలు నిర్వహించింది. ఆలయ ప్రధాన అర్చకుడు నరేశ్‌చార్యులు అర్చన చేసి, తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు చేశారు. అనంతరం డాక్టర్లు ఆలయంలో కలియదిరిగి రాతి కట్టడాన్ని పరిశీలించారు. కాకతీయుల కట్టడాలను భావితరాలకు అందించాలన్నారు.

పవళింపు సేవలో పాల్గొన్న భక్తులు

మందరగిరిలో ఘనంగా డోలోత్సవం

మహదేవపూర్, మార్చి 25 : మండల కేంద్రంలోని మందరగిరి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం డోలోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యతో తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు తిరునగరి నవీన్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. ఊయల కట్టి జోల, లాలి పాటలు పాడి పవళింపు సేవ చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

అపరిచితుల సమాచారం ఇవ్వాలి

వాజేడు,మార్చి 25 : అపరిచితులు ఎవరైనా గ్రామంలోకి వస్తే సమాచారం అందించాలని మొరుమురు గ్రామస్తులకు వాజేడు ఎస్సై చావళ్ల వెంకటేశ్వరరావు సూచించారు. గ్రామస్తులతో సోమవారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. యువత గంజాయి, గుడుంబా, బెల్లం వంటి వాటిని సరఫరా చేసినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

ఇసుక తరలిస్తున్న నలుగురిపై కేసు

గోవిందరావుపేట, మార్చి25 : అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నలుగురిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు పస్రా ఎస్సై కమలాకర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. రెండు రోజుల క్రితం రంగాపూర్‌కు చెందిన అంబాల నరేందర్ గ్రామ అటవీ సమీపం నుంచి ఇసుక తరలించి సోమలగడ్డ క్రాస్‌లోని పన్నాల శ్రీనివాస్‌రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద నిల్వ చేశాడు. ఆదివారం రాత్రి పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా జేసీబీ సాయంతో టిప్పర్‌లో ఇసుక లోడ్ చేస్తున్న ఎడ్ల శ్రీకాంత్, నాయిని నరేశ్, తుమ్మల నరేందర్, గంగుల రాజును అదుపులోకి తీసుకున్నారు. టిప్పర్, జేసీబీని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

కనుల పండువగా తిరుకల్యాణం

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం

వెంకటాపురం (నూగూరు), మార్చి 25 : భక్తుల కొంగు బంగారం.. కోరిన కోర్కెలు తీర్చే శ్రీ పద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం సోమవారం కనుల పండువగా జరిగింది. మండల కేంద్రంలోని ఆలయంలో దేవాదాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ ఆనందాచార్యులు, పురోహితులు కల్యాణ తంతు నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం, మంగపేట మండలాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలంతో పాటు ఛత్తీస్‌గఢ్ నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. కల్యాణ మహోత్సవానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. భక్తులకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంపా రాంబాబు, సీనియర్ నాయకుడు గూడపర్తి నర్సింహమూర్తి, మండల కార్యదర్శి పిల్లారసెట్టి మురళి, అధికార ప్రతినిది డర్రా దామోదర్, వేల్పూరి లక్ష్మీనారాయణ, పూజారి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాఘవాపూర్, ఆశిరెడ్డిపల్లిలో..

టేకుమట్ల : మండలంలోని రాఘవాపూర్ గుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి, ఆశిరెడ్డిపల్లిలోని శ్రీ భూనీల సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణ వేడుకలు సోమవారం కనుల పండువగా జరిగాయి. ఏటా హోలీ రోజున నిర్వహించే వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. ఈ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోటగిరి సతీశ్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు నందికొండ శోభారాణీ మహిపాల్‌రెడ్డి, వెలిశెట్టి స్వర్ణలత, ఆలయ కమిటీ అధ్యక్షుడు బండ రఘోత్తంరెడ్డి, అంబాల కిరణ్, సభ్యులు, నిర్వాహకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

స్వామి వారి కల్యాణాన్ని తిలకిస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, భక్తులు